నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


మంగళవారం 9 జనవరి 2024


## జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిద్దాం.
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి






వివరాలు 5లో


## విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయి.

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




వివరాలు 5లో


## హై కోర్టు ఆదేశాలతో...

### అసైన్మెంట్ భూముల జోలికి పోవద్దు

– కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ డిమాండ్




వివరాలు 8లో


# నిర్దిష్ట గడువులోపు... సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి..!

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; నిర్దిష్ట గడువులోపు సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని సాధించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ ప్రగతిపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్నివేగవంతంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు ఎఫ్ సీ ఐ కి బియ్యం నిల్వలు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికే ఎఫ్.సి.ఐకి సీ.ఎం.ఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ, అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెద్ద ఎత్తున పెండింగ్ లో ఉందన్నారు. ఈ నెల 21 వరకు ఎఫ్.సీ.ఐ గడువు పొడిగించినందున, నిర్ణీత సమయంలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలు చేరేలా చూడాలన్నారు. రైస్ మిల్లుల వారీగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరిపేలా కృషి చేయాలని, ప్రతి రోజు కనీసం 80 నుండి 90 శాతానికి పైగా మిల్లింగ్ నిర్వహించేలా చూడాలని, కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలించాలని, ఎక్కడైనా పక్కదారి పట్టినట్లు, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పీ.డీ.ఎస్ బియ్యం రీసైక్లింగ్ ను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, పోలీసు అధికారులను సమన్వయము చేస్తూ, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.





### అభయహస్తం దరఖాస్తులను సకాలంలో అప్లోడ్ చేయాలి : సీ.ఎస్

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అభయహస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోపు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. రోజువారీగా నమోదు తీరును పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలను గుర్తిస్తే వాటిని పరిష్కరించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 3,83,979 దరఖాస్తులు వచ్చాయని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. వాటిలో ఇప్పటికే లక్షకు పైగా దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ముందస్తు ప్రణాళికతో దరఖాస్తులు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నిర్ణీత సమయంలో గా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఎస్ఓ వనజాత, డిపిఓ సురేష్ మోహన్, డిఆర్ఓ నగేష్, సివిల్ సప్లై స్ డి ఎం సుగుణ బాయ్ పాల్గొన్నారు.

## అభయహస్తం డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన ఆర్డిఓ



రేగోడు సూర్య –మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ప్రజల నుండి అభయహస్తం దరఖాస్తులను స్వీకరించిన డాటా ఎంట్రీ ప్రక్రియను సోమవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో మెదక్ ఆర్డిఓ అంబదాస్ పరిశీలించారు. ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేయాలని ఆర్డిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాల లక్ష్మి ,ఎంపీడీవో సీత రావమ్మ ,గిర్ధవార్ ఫిరోజ్, ఎంపీపీ సరోజన సాయిలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరణ చేపట్టండి

- సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని
- **ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి**




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; శనివారం నాడు, హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన ధరకాస్తుల కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డిఎస్ చౌహన్,లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్నివేగవంతంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్ సీ ఐ)కు బియ్యం నిల్వలు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికే ఎఫ్.సి.ఐకి సీ.ఎం.ఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ, అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెద్ద ఎత్తున పెండింగ్లోనే ఉండిపోయిందని అన్నారు.



జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన డైలీ టార్గెట్ ప్రస్తుతం 79 % శాతం జరుగుతుందని , దానిని 100 శాతం పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ , పౌర సరాఫరాల శాఖ అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు, మంత్రిగారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు, లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులును తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,జిల్లాలో అన్నిరైస్ మిల్లర్ల వద్ద వున్న ధాన్యంను మిల్లింగ్ చేసి బియ్యం పెట్టవలసిన అఖరి తేదీ ఈ నెల 31 లోగా ముగుస్తుందని, ఖచ్చితంగా పొడిగించే అవకాశం లేదని మిల్లర్లు అందరూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు గడువుతేదీ లోగా పాటించి బియ్యం పెట్టాలని లేనిచో అట్టి వారిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవిన్యూ ) రమేష్, వెంకటేశ్వర్లు, , డిసిఎస్ఓ బ్రహ్మారావు డిఎం సివిల్ సప్లై హరికృష్ణ , ఈడియం సందీప్ ,తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ రాముని అక్షింతల పంపిణీ



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలోని మాధవ నగర్ కాలనీ గాంధీ చౌక్ కాలనీలలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్.. వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్.. ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షులు కందుకూరి రవీందర్ చేతుల మీదుగా సోమవారం ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు.. అక్షింతలతోపాటు భవ్య రామ మందిరం నిర్మాణ చిత్రపటం.. కరపత్రం ఇంటింటికి అందజేస్తూ జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతుండడంతో.. ఆరోజు సాయంత్రం ప్రతి ఇంటిలో 5 దీపాలు వెలిగించాలని వివరిస్తున్నారు.. ఈ కార్యక్రమాలలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర బాధ్యులు సీతారామారావు సతీష్ గౌడ్ .. అన్నారం మురళి.. చకిలం సంతోష్ కుమార్ .. రాము.. తదితరులు పాల్గొన్నారు..

# సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

న్యాల్కల్ , మేజర్ న్యూస్ : సూర్య దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను సోమవారం నాడు హద్నూర్ ఎస్ఐ రామనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య తెలుగు దినపత్రిక , ప్రజల సమస్యలను, వెలికితీస్తూ, ప్రజాదరణ పొందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇక్బాల్, సిబ్బంది అభినేర్, శ్రీ సాయిబాబా ఫర్టిలైజర్ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇంటింటికి అయోధ్య అక్షింతలు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో అయోధ్య ప్రాణ ప్రతిష్ట పూజిత తలంబ్రాల ఊరేగింపు మహోత్సవాన్ని సర్పంచ్ గన్నమనేని అనిత రావు సోమవారం ప్రారంభించారు.అనంతరం మంగళ వాయిద్యాలతో అయోధ్య తలంబ్రాలను ఇంటింటా పంపిణీ చేశారు.ఉప సర్పంచ్ రేవోజు భాస్కరాచారి,మాజీ సర్పంచ్ మామిడి లక్ష్మారెడ్డి, చిలుముల దేవదాస్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి చెన్నారెడ్డి,గన్నమనేని సుధీర్ రావు,మహేందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, రమణారెడ్డి,రాజిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మహిళలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 10వ తరగతిలో... 100% ఫలితాలు సాధించాలి

**-డి.అంజయ్య మండల విద్యాధికారి**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లి, ప్రాథమిక పాఠశాల తంగడపల్లి (తాండా) పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందన్నారు.10వ తరగతిలో 100% ఫలితాలు సాధించాలి, 10వ తరగతి విద్యార్థులు 100% హాజరు కావాలి ఆయన కోరారు. పాఠశాలలో ఈ రోజు 28 మంది విద్యార్థులకు గాను 20మంది విద్యార్థులు హాజరైనారు. రోజు ఉదయం 5గంటలు మార్నింగ్ వేకప్ కాల్ చేసి, ఉదయం విద్యార్థులు చదివే విధంగా చూడాలని తెలపడం జరిగిందని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, జ్యోత్స్న,సిఆర్పిలు రాజేశ్వర్, నాగరత్నం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటింటికి అక్షింతల పంపిణీ..



బెజ్జంకి,సూర్య న్యూస్: మండలంలోని తోటపల్లి గ్రామంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం నుంచి వచ్చిన అక్షింతలను సోమవారం ఇంటింటా పంపిణీ చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# హై కోర్టు ఆదేశాలతో...

# అసైన్మెంట్ భూముల జోలికి పోవద్దు

## – కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ డిమాండ్



ఝరాసంగం,మేజర్ న్యూస్: హైకోర్టు ఆదేశాల మేరకు అసైన్మెంట్ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టరాదని వాటి జోలికి వస్తే సహించేది లేదని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు రామచందర్ హెచ్చరించారు. ఝరాసంగం మండలంలోని ఎల్గోయి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రామచందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్గోయికి చెందిన 108 మంది రైతులు అసైన్మెంట్ భూముల విషయమై హైకోర్టును ఆశ్రయించగా స్టే ఇవ్వడం జరిగిందన్నారు. దీని ప్రకారం ప్రకారంగా రెవెన్యూ , టీఎస్ఐఐసి అధికారులు రైతుల భూమిలోకి ప్రవేశించి ఎలాంటి పనులు చేపట్టరాదన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా రైతుల్ని బెదిరించి భయాందోళన గురిచేసి నిరసనగా ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించిన పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా స్పందించి పట్టా భూమికి ఎంతైతే పరిహారం చెల్లిస్తున్నారో అంత చెల్లించి రైతులని ఆదుకోవాలని కోరారు. న్యాయం జరగని పక్షంలో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.రైతులందరూ కలిసికట్టుగా ఉంటే కచ్చితంగా విజయం సాధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శంకర్, గోపాల్, యేసయ్య, అంజమ్మ, నర్సింలు, తుల్జమ్మ, రాములు, లక్ష్మి కృష్ణ, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పాలి



చేగుంట మేజర్ న్యూస్ :- ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే చిన్నారులకు విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పించాలని బోనాల సముదాయ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు సూచించారు. సోమవారం సముదాయ పరిధిలోని చిన్న శివునూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి,పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూచిన్ననాటి నుండే విద్యార్థులకు అక్షరాలు బోధించడంతో పాటు క్రమశిక్షణను ,సంప్రదాయాలను నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచి పాఠశాలలకు పిల్లలను పంపిస్తున్న విషయాన్ని మరచిపోవద్దన్నారు.గ్రామంలో డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు.గ్రామంలోని ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజలలో విద్య ఆవశ్యకతపై చైతన్య పరచాలని అన్నారు.పాఠశాల ఆవరణలో ఉన్న మూత్ర శాలలను పరిశీలించి,ఇబ్బందులు లేకుండా చూడాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి,సమాజంలోని ప్రజల మన్ననలను పొందాలన్నారు. అనంతరం సి.ఆర్.పి సంతోష్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ,ఉపాధ్యాయులు జగన్ లాల్, శశిధర్ రెడ్డి ,రవీందర్ ,అనంతశర్మ ,సౌమ్యలు చిన్న శివునూరు గ్రామంలో వీధి వీధి తిరిగి ఆరు నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న బడి ఈడు పిల్లలను సర్వే ద్వారా గుర్తించి, పాఠశాలలో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అరుణ,సిద్ధిరాములు, రాజు ,మహేష్, అంజయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుంటల్లో అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని కోమటికుంట,మిాదికుంట లలో కబ్జాలకు పాల్పడి అక్రమంగా ఇల్లు నిర్మాణాలపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా కబ్జాలకు పాల్పడుతున్న ఇంటి నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కుంటలలో ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించుకుంటే చర్యలు తప్పవని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్,నీటిపారుదల శాఖ అధికారులు దిలీప్, సర్వేయర్ వీరభద్రం, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయంలో తెలంగాణ అల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సర్వీసు కాలంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలోనూ వారి సూచనలు కీలకమని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, ,మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాటి సత్యనారయణ, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు వైకుంఠ రావు,రామ రావు,వెంకట్ రెడ్డి,దేవేంద్ర చారీ,రాధ కృష్ణ, నారద,ఎల్. ఐ.జి కాలనీ ప్రెసిడెంట్ యాదగిరి రెడ్డి ,మాజీ అధ్యక్షులు నారాయణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి.!

## టి.ఎం.డి.ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్.



పటాన్ చెరు రూరల్ మెజర్ న్యూస్ ; తల సేమియా వ్యాధి బాధితుల సహాయార్థం ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని కే.కే.వి.బీ.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మడపతి రవికుమార్ అన్నారు. పటాన్చెరు మండల పరిధి ఇస్నాపూర్ గ్రామంలో కండర క్షిణత వ్యాధి బాధితుల సంఘం, యువ చైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం సభ్యులు ఆదివారం పలువురు దాతల సహకారంతో తలసేమియా వ్యాధి బాధిత చిన్నారుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరం మరియు అవయవ దాన నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ మెగా రక్తదాన శిబిరం,అవయవ దాన నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రక్తదాతల నుండి సేకరించిన 25.యూనిట్ల రక్తాన్ని సైకిల్ సెల్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వారికి ఇవ్వడం జరిగింది. మరియు దివ్యాంగుల్లో ఉత్సాహం నింపే కార్యక్రమం 2024జోష్ కూడా చేసారు.

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాధితులు ప్రతి పదిహేను రోజులకొకసారి రక్తం ఎక్కించక పోతే వారి జీవితం అగమ్య గోచరం అవుతుంది.కాబట్టి వారి సమస్యను దృష్టిలో పెట్టుకొని కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం గౌరవ అధ్యక్షుడు మడపతి రవికుమార్ ఈ రక్తదాన శిభిరం ద్వారా ఆ చిన్నారులకు జీవితాన్ని ఇవ్వాలని చూసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రపంచ రికార్డు నెలకొల్పిన డా.సంపత్ కుమార్ గారు హాజరై ప్రతి మూడు, నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేసినచో క్యాన్సర్ మరియు గుండె పోటు వచ్చే ప్రమాదం తప్పుతుంది అన్నారు.ఈకార్యక్రమంలో 21మంది రక్తం దానం చేశారు అందులో ముగ్గురు మహిళలు కూడా రక్తదానం చేయడం విశేషం. అనంతరం దివ్యాంగుల చేత డాన్స్, ఆటలు,పాటలు పాడించి దివ్యాంగుల్లో నూతనోత్సాహం నింపారు. ఈ కార్యక్రమానికి ఇస్నాపూర్ సర్పంచ్ బాలమణి,ఎం.పి.టి.సి శ్రీశైలం,ఉపసర్పంచ్ శోభ, రచయిత్రి శోభా పేరిందేవి, అవయవదాన సంధానకర్తగా గురుప్రసాద్, మహేష్, వెన్కోబా, కంచికారి శ్రీనివాస్,కృష్ణ,సాయిలు, బాపు వెంకన్న, సంపత్,అన్వర్, దివ్యాంగులు పాల్గొన్నారు.

